# పొద్దుతిరుగుడు సాగు యాజమాన్య పద్ధతులు





**డా॥ సి.హెచ్. సౌమ్య**
శాస్త్రవేత్త (సేద్యపు విభాగం)

**డా॥ ఎ. రాజు**
శాస్త్రవేత్త (సస్యరక్షణ)

**డా॥ ఎన్. రాజన్న**
ప్రధాన శాస్త్రవేత్త హెడ్


भाकृअनुप
ICAR

## కృషి విజ్ఞాన కేంద్రం

పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం, మమూనుర్, వరంగల్ జిల్లా

నూనె గింజ వంటలలో వేరుశనగ తరువాత పోద్దుతిరుగుడు వంటను అధికంగా సాగు చేస్తున్నారు నూనె గింజల ఉత్పత్తిలో సుస్థిరతను సాధించాలి అంటే పోద్దుతిరుగుడు సాగు విస్తరణం పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.ప్రస్తుత కాలంలో పోద్దుతిరుగుడు నూనె వినియోగం ఎక్కువ అయ్యి, మద్దతు ధర పెరగడం వల్ల దీనిని సాగు చేయడానికి రైతులు ఆసక్తిని చూపు తున్నారు.

మన రాష్ట్రం మరియు వరంగల్ జిల్లాలో పొద్దుతిరుగుడు వంటను యాసంగిలో కొద్దిపాటి నీటి వనరులను ఉపయెగించుకొని తక్కువ కాలపరిమితి గల పంటగా సాగు చేసి మంచి దిగుబడులు, అధిక నికరాదాయం పొందవచ్చును.

**నేలలు :** నీరు నిల్వ ఉండని ఎర్ర చల్క, ఇసుక, రేగడి, ఒండ్రు నేలలు ఈ పంట సాగుకు శ్రేష్ఠమైనవి వర్షధార పంటకు బరువైన నల్లరేగడి నేలలు, నీటి వసతి ఉన్నట్లయితే తేలిక నేలలు అనుకూలమైవి. నేలను 2-3 సార్లు దున్నుకొని ఎకరానికి 34 టన్నుల పశువుల ఎరువును వేసి కలియదున్ని వేసవిలో దుక్కిని ఎండ బెట్టుకోవాలి.

**విత్తే సమయం :** నవంబర్ 1 నుండి డిసంబర్ 30 వరకు, వేసవిలో జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు

**హైబ్రిడ్ రకాలు :** కె.బి.ఎస్.ఎచ్.-44, ఎన్.డి.ఎస్.ఎచ్.-1, డి.ఆర్.ఎస్.ఎచ్,-1, కె.బి.ఎస్.ఎచ్. -78

**విత్తన మోతాదు :** ఎకరాకు 2.5-3.0 కిలోల విత్తనం అవసరమవుతుంది.

**విత్తనంశుద్ధి :** నెక్రోసిస్ వైరస్ తెగులు సమస్యను అధిగమించడానికి థయోమిథాక్సామ్ 3 గ్రా. లేదా ఇమిడా క్లోప్రిడ్ 5.0 మి. లీ ఒక కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెలుగు నివారణకు ఇప్రొడియాన్ 25%+ కార్బండాజిమ్ 25% మందును 2గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేనుకోవాలి.

**విత్తే పద్ధతి :** బోదెలు చేసి విత్తనం నాటినట్లయితే పంటకాలంలో వివిధ దశల్లో నీటి తడులు ఇవ్వడానికి, పైపాటుగా ఎరువులు వేయటానికే కాకుండా మొక్కలకు తగినంత పటుత్వం కూడా లభిస్తుంది.

**విత్తే దూరం :** తేలిక నేలల్లో 45 సెం.మీ×20-25 సెం.మీ, నల్లరేగడి నేలల్లో 60 సెం.మీ×30 సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి. విత్తనం మొలకెత్తిన 10-15 రోజుల తర్వాత కుదురుకు ఆరోగ్యవంతమైన ఒక మొక్కను ఉంచి మిగిలిన మొక్కలను తీసివేయాలి.

**ఎరువుల యాజమాన్యం :** ఒక ఎకరానికి నత్రజని 24 కిలోలు (25 కిలోల యూరియా)
భాస్వరం 24 కిలోలు (150 కిలోల సూపర్ ఫాస్ఫేట్),
పొటాష్ 12 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పోటాష్ 20 కిలోలు) అవసరం.

**నీటి యాజమాన్యం :** నేలల రకాన్ని బట్టి, వగటి ఉష్ణోగ్రతను బట్టి ఎర్ర నేలల్లో 8-10 రోజుల వ్యవధిలో,నల్లరేగడి నేలల్లో 15-20 రోజుల వ్యవధిలో నీటి తడులు పెట్టాలి. మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజకట్టే సమయం కీలకదశలు. కాలువలు, బోదెల పద్ధతిలో నీరు ఇచ్చినట్లయితే నీటి వృథా తగ్గుతుంది.

**కలుపు నివారణ, అంతరకృషి :** పెండిమిథాలిన్ అనే కలుపు మందును 600 మి. లీ. / ఎకరానికి విత్తిన 24-48 గంటల లోపు తేమ గల నేలపై పిచికారీ చేయలి. పంట విత్తన 25-30 రోజుల తర్వత గుంటక/దంతిలో అంతరసేద్యం చేయలి.

## సస్యరక్షణ

**పచ్చదీపపు పురుగులు :** దీపపు పురుగులు ఆశిస్తే, ఆకుల చివర్లు పసుపు పచ్చగా మారి, పూర్తిగా ముడుచుకొని దోనెల లాగా కనిపిస్తాయి. వాతావరణంలో ఉష్ణోగ్రతలు 30°C కంటే ఎక్కువైనపుడు, పైరు బెట్టకు గురైనపుడు వీటి ఉధృతి ఎక్కువగా ఉంటుంది. మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ. లేదా డైమిథోయేట్ 2 మి. లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**పోగాకు లద్దె పురుగు :** ఈ పురుగు ఆకులపై పత్రహరితాన్ని తినివేసి, కేవలం ఈనెలను మాత్రమే మిగులుస్తుంది. పురుగులు చిన్నవిగా ఉన్నపుడు 5 శాతం వేపగింజల కషాయం పిచికారీ చేసుకోవాలి. నివారణకు నొవల్యురాన్ 200 మి.లీ. లేదా ఫ్లూబెండమైడ్ 40 మి.లి. ఒక ఎకరాకు సరిపోయేలా 200 లీ. నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

**తెల్లదోమ:** ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని (పల్లాకు తెగులు) కూడా వ్యాపింప చేస్తాయి. నివారణకు ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా లేదా డైఫెన్ తయూరాన్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**తామర పురుగులు:** తామర పురుగులు ఆశించినప్పుడు ఆకుల అడుగు భాగాన గోధుమ/ఇనుము రంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు థయోమిథాక్సామ్ 100 గ్రా. + వేప నూనె 1లీ + ఒక కిలో సబ్బు పొడి 200 లీ. నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారీ చేసుకోవాలి.

**శనగపచ్చ పురుగు :** ఈ పురుగులు లేత ఆకులపైన, పువ్వులపై చేరి రంధ్రాలను ఏర్పరుస్తాయి. నివారణకు 1 కిలో బి.టి. ఫార్ములేషన్ లేదా 5 శాతం వేపగింజల కషాయాన్ని పురుగులు చిన్న దశలో ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5గ్రా లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**ఆల్టర్నేరియా ఆకుపచ్చ తెగలు:** ముదురు గోధుమ రంగు మచ్చలు ఏర్పడి. ఆకులు మాడిపోయినట్లు అవుతాయి. నివారణకు ప్రొపికొనజోల్ 25% ఇసి 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఒక కిలో విత్తనానికి 2 గ్రా. ఇప్రోడియాన్ + కార్బండిజమ్‌తో విత్తన శుద్ధి చేయాలి.

**బూడిద తెగలు :** ఆకులపై, అడుగుభాగాన బూడిద లాంటి పొడి కప్పబడి ఉటుంది. తేమ తక్కువగా ఉండే వేడి వాతావరణంలో తెగులు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రబీలో నీటి పారుదల కింద సాగు చేసిన పంట పై ఎక్కువగా ఉంటుంది. డైనోక్యాప్ 1 మి.లీ. లేదా ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**నెక్రోసిస్ తెగులు:** ఆకుల మధ్య ఈనె ఎండిపోయి నలుపు రంగుకి మారుతుంది. క్రమంగా కాండానికి వ్యాపిస్తుంది. ఆకులు సరిగా పెరగక గిడసబారి పోతాయి. పువ్వు సరిగా విచ్చుకోక తిరిగి వంకరగా మారుతుంది. తామర పురుగుల ద్వారా వ్యాప్తిచెందుతుంది. గట్లమీద పార్థినియం మొక్కలు ఉండడం ద్వారా తెగులు ఉధృతి ఎక్కువగాఉంటుంది. విత్తనశుద్ధి చేయాలి. పార్ధీనియం కలుపును నివారించాలి. ఇమిడాక్లోప్రిడ్ 4.0 మి. లీ/10 లీ. నీటికి, థయోమిథాక్సామ్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి రెండు సార్లు పిచికారీ చేయాలి.

**గింజ నాణ్యత కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు:** పరాగ సంపర్కం జరగడానికి తేనేటీగాలు ఎంతగానో సహాకరిస్తాయి కావున పుష్పించే సమయంలో హానికరమైన రసాయన పురుగు మందులను పిచికారి చేయకూడదు. ఉ॥ 7.00గం॥ల సమయాల్లో సున్నితమైన వస్త్రంతో పువ్వు మీద రుద్దాలి. వారం రోజులకి ఒక్కసారి చెయ్యడం వల్ల ఫలదీకరణ సక్రమంగా జరిగి గింజ నాణ్యత పెరుగుతుంది.

**పక్షులు బెడద :** ఈ పంటకు ముఖ్యంగా రామచిలుకల బెడద ఎక్కువ. వీటి రాక నివారణకు పైరును కనీసం సామూహికంగా 20-25 ఎకరాలలో వేయాలి. మెరుపు రిబ్బనులను పైరు పైన అడుగు ఎత్తున, సూర్యరశ్మి రిబ్బను పై పడేలా కట్టాలి. శబ్దాలు చేసి, దిష్టి బోమ్మలను ఉపయోగించి పక్షులను పారదోలాలి.

**పైరుకోత :** పువ్వు వెనుకభాగం నిమ్మ పచ్చరంగుకి మారిన తర్వాత, పువ్వులను కోసి 2-3 రోజుల పాటు ఆరనివ్వాలి. ట్రాక్టరు ద్వారా నడిచే నూర్పిడి యంత్రాలను ఉపాయోగించి విత్తనాన్ని వేరు చేసుకోవచ్చు. గింజల్లో తేమ 9-10 శాతం వచ్చే వరకు ఎండబెట్టాలి.

**దిగుబడి :** నీటి పారుదల కింద ఎకరాకు 800-900 కిలోలు దిగుబడి సాధించ వచ్చును.

## ఇతర వివరాలకు సంప్రదించండి


**ప్రధాన శాస్త్రవేత మరియు హెడ్**

**కృషి విజ్ఞాన కేంద్రం, మామునూర్, వరంగల్ జిల్లా.**

**ఫోన్: 9100956361**